# తాలూకాఫీసు గుమస్తా

శొంఠి కృష్ణమూర్తి

●

ఎప్పటిగతా వాళ్లందరికంటే ఆలస్యంగా, తలుపులు తాళం వేసుకోవాలని తొందరచేసే నౌఖర్ని లోపల కపిస్తూ, కార్డుబోర్డు ఫైల్లో 'అర్జంటు' ఆఫీసు కాగితాల్ని కట్టి యింటిముఖం పట్టాడు ఆంజనేయులు.

ఆంజనేయులు పదిహేడేళ్ళ క్రితం తాలూకా ఆఫీసులో గుమాస్తాగా చేరాడు. ఇప్పటికీ అంతు లేని సముద్రంలో ఈదుతున్నవాడిలా ఆ ఉద్యోగంతోనే కొట్టుకుంటున్నాడు.

యుద్ధకాలంలో అన్నిటి ధరలూ నూటికి నాలు గైదురెట్లు పెరిగినా అతని కివ్వబడే కరువుభత్యం నూటికి ఇరవైఅయిదన్నా లేదు.

అతను చాలా అణకువగల సేవకుడు. (మోస్టు ఒబీడియంట్ సర్వెంట్) ఎప్పుడూ అధికారుల చేత మాటపడలేదు. అన్నిటికీ ముందుభాగాన ఉండేవాడు. అయినప్పటికీ అధికారులు అధికార మదంతో అతన్ని కించపర్చిన క్షణాలు లేక పోలేదు. ఆ క్షణాల్లో అతనిలో ఒకవిధమైన భావం కలిగి, మనస్సుని విచారంలో ముంచేది: "నేను బానిసని కావడంలేదు కద !" అని.

కాని అది రోజుల దొర్లుబాటుతో మనస్సులో అడుగున ఎక్కడో అణిగిపోయేది. అవును, ఇతరుల సేవలో ఉన్నపుడు ప్రతివాడికీ అలాంటి భావం కలగడం సహజం. కాని దాన్ని వాడు ఏవేవో సమర్థనలతో మరిచిపోడానికి ప్రయత్నిస్తాడు.

ఆంజనేయులు యింటికి రాగానే బట్టలు మార్చుకుని అరుగుమీద అక్కడ చేరిన తక్కిన తోటి ఉద్యోగస్థులతోపాటు దినపత్రికను తిరగేశాడు. పత్రిక చదవడాన్ని బద్ధకం వల్లో, చత్వారంవల్లో నిషేధించుకున్న ఒకముసలి గుమాస్తా "విశేషాలు ఏమిటని" అడుగుతే ఏమీ లేవన్నాడు ఆంజనేయులు.

అది అక్కడ సర్వసాధారణంగా జరిగే విషయమే. అతను పత్రిక చదవని రోజూ, విశేషాలు లేవనని రోజూ లేదు. కాని ఆ రోజుల్లోనే ప్రపంచయుద్ధం జరిగి ముగిసింది; జీవిత పరిమాణం ఎన్నోరెట్లు పెరిగిపోయింది; ఇండియా స్వాతంత్ర్యం వచ్చింది; పాకిస్తాన్ జన్మించింది; నౌఖాలీలో, పంజాబ్‌లో, హైదరాబాద్‌లో హిందూ ముస్లిం సంఘర్షణలు జరిగి వేలకొలదీ జనం ధన ప్రాణ, మానాల్ని పోగొట్టుకున్నారు. అప్పటికీ ఆంజనేయులు మాత్రం 'విశేషాలు లేవ'నని రోజు లేదు.

రాత్రి ఎనిమిదిగంటలకల్లా భోజనం, అదీ ముగించుకుని దీపంముందర కూచుని 'అర్జంటు' ఆఫీసు కాగితాల విషయం చూడసాగాడు. తను ఉద్యోగం చేస్తున్న ఈ ఇన్నిసంవత్సరాలలో ఆఫీసుకు 'అర్జంటు' అనని కాగితంలేదు. అతను ఇలా ఎన్నిరోజులు, ఎన్నిగంటలు ఆఫీసుపని కోసం ధారపోశాడో, అతనితోపాటు నిద్ర లేకుండా పాటుపడే ఆ తుప్పుపట్టి, మసిబారిన హారికేన్ లాంతరుకీ, ఎప్పుడూ సంతోషంగా మనసిచ్చి మాట్లాడానికి సావకాశం లేని 'అర్జంటు' ఆఫీసుపనికి జీవితాన్ని అంకితమిచ్చిన ఆ శ్రమజీవి అయిన భర్తని చూసుకుని మనసులో పడే వ్యథనంతటినీ మనస్సులోనే అణచుకునే అతని భార్య హృదయానికీ తెల్సు.

అంతలోకే తహసీల్దార్ గారి నౌఖరు వచ్చి వీధి గుమ్మందగ్గర "ఆంజనేయులుగారున్నారా ?" అని అరిచాడు.

గోచి సవరించుకుంటూ వెళ్ళి వీధితలుపు తీశాడు.

"ఏం ? ఎందుకూ ?"

"తహసీల్దార్ గారు రమన్నారండి"

"ఆఁ ! ఎందుకూ, ఇప్పుడు ? ఏం పని ?"

"ఏమీ చెప్పలేదండి, అర్జంటుగా తీసుకు రమ్మన్నారండి."

"అయితే నువ్వు నడు, నేను చొక్కా వేసుకుని వస్తాను" అని ఆంజనేయులు నౌఖర్ని పంపించేశాడు.

అతనికి లోపల ఏదో భయం కలిగింది. ఇలా రాత్రివేళ ఎందుకు పిలిపిస్తాడు తహసీల్దారు? ఏమిటా అర్జంటు పని? ఏమీ పాలుపోలేదు.

ఇలా ఆలోచించుకుంటూనే బొత్తాలు లేని చొక్కా తొడుక్కుని, ఒక తువ్వాలు వేసుకుని తహసీల్దారుగారింటికి బయలుదేరాడు గుండెలు చేత బట్టుకుని.

"నమస్కారమండి" అన్నాడు ఆయన్ని చూడగానే.

"రండి, కూచోండి" అన్నాడు తహసీల్దారు లేవకుండానే. ఆయన ఆంజనేయులుకంటె చిన్న.

కూచోకుండానే ఆంజనేయులు సమాధానం చెప్పాడు: "నేను తయారు చేయవలసిన ఎకౌంట్ కాగితాలు చూస్తున్నాడు. ఇంతలో ఏదో అర్జంటు పని అన్నారట..."

తహసీల్దారు వచ్చినవ్వుని లోపలికి నెట్టుకుంటూ "ముందు కూచోండి, ఇదేం ఆఫీసు కాదు. సావకాశంగా మాట్లాడుకుందాం" అన్నాడు.

ఆఫీసరు వరస చూసి ఆశ్చర్యపోతున్న ఆంజనేయులు పక్కనే ఉన్న బెంచీమీద కూచుని ప్రశ్నార్థకంగా చూడసాగాడు.

"అబ్బే కంగారుపడకండి, మరేమీ కారణంచేత కాదండీ. ఎల్లుండి నాన్ గజిటెడ్ ఆఫీసర్ల సమ్మె ఉంది కదూ..."

"అదేమో నాకు తెలియదండీ; నా అయిదుగురు పిల్లల సాక్షిగా, ఆ విషయం నేనసలు ఎరగనంటే నమ్మండి. మీరీ ఊరు వొచ్చినప్పటి నుంచి చూస్తున్నారుగా, నా పనేమో, నేనేమో" అన్నాడు ఆంజనేయులు మాటకడ్డువచ్చి.

ఈ సారి తహసీల్దార్ పెకెలి నవ్వేశాడు, అతని అమాయకత్వాని చూసి, ఆంజనేయులుకు మాత్రం ఆ నవ్వు అర్థం కాలేదు.

"మీరేం సమ్మెనాయకులవుతున్నారని కాదు నే నన్నది. మీరుకూడా సమ్మెలో పాల్గొనాలని. నేనే నాన్ గజిటెడ్ ఆఫీసర్లకి ఇక్కడ అధ్యక్షుణ్ణవడంవల్ల మీతో స్వయంగా చెప్పవల్సివచ్చింది"

## కడసారి కోరిక!




ఆంజనేయులుకి పొందిన ఆశ్చర్యానికి అంతులేదు. ఏమిటి? తన ఆఫీసరు తన్ని సమ్మె చెయ్యమనడం?

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా దొర్లాయి.

"ఏమిటి ఆలోచిస్తున్నారు" అన్నాడు తహసీల్దారు నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ.

"నాకు అర్థమవడంలేదు. అందులో పిల్లలు కలవాణ్ణి."

"మరి నేను? ఉద్యోగం? ఒక విషయం ఆలోచించండి: స్వతంత్ర ప్రభుత్వమే మనకి సరిపోను అండ్ బట్టా యివ్వకపోతే..."

"ప్రభుత్వాన్ని సంది కొట్టిస్తారా?" అన్నాడు ఆంజనేయులు చప్పున — మోస్టు ఒబీడియంట్ సర్వెంట్ననే మాట గుర్తుకు తెచ్చుకుని.

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12. తంబుచెట్టి వీధి, మదరాసు_1

★

[ప్రచురణ: ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అర్ధసంవత్సరానికంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.


## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటేజవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుచెట్టివీధి,జి.టి. మద్రాసు" అనివ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.

"మంత్రుల జీతాలు పెంచుకునేందుకు పురుడు లేదుటండీ, సెంట్రల్ గవర్నమెంట్ ఫ్యూనుకుండే జీతం మన గుమాస్తాకి లేదూ?"

ఆంజనేయులుకు ఆఫీసరుతో వాదనకి దిగుతున్నామన్న సంగతి గుర్తొచ్చి ఊరుకున్నాడు.

"అల్లాగే లెండి" అని లేచాడు వెళ్ళిపోడానికి "సెలవు"

"తప్పకుండా పాల్గొనాలి" మళ్ళీ రెట్టించాడు తహసీల్దారు.

ఇంటికి వెళ్ళిపోతున్నంతసేపూ అదే ఆలోచించుకున్నాడు ఆంజనేయులు. తహసీల్దారుగారు పాల్గొనాలంటె, అంతకంటె గొప్ప ఉద్యోగా తను?

సమ్మె ప్రారంభించిన రెండురోజులకే తహసీల్దారుని వేలూరు తీసుకుపోయారు. దీనితో అక్కడి ఉద్యోగులకి మరీ పట్టుదల వచ్చింది.

పద్నాలుగురోజులు సమ్మె చేశారు. తిండిక్కూడా జీతం చాలని ఉద్యోగులు. ప్రభుత్వంవాళ్ళ కోర్కెల్ని అర్థంచేసుకోడానికి బదులు నిర్బంధం ఉపయోగించ ప్రయత్నించింది. సాధారణంగా శ్రామికుల్లోవుండే ధైర్యం, పట్టుదల, కట్టుబాటు మన మధ్యతరగతి ఉద్యోగుల్లో లేకపోవడంచేత, కొందరు సంఘసభ్యులు పెడదోవ పట్టించడంచేతా సమ్మె అసంతృప్తికరంగా ముగిసింది.

ఆఫీసరు కొంతమంది ఉద్యోగుల్ని తిరిగి ప్రవేశపెట్టుకోడంలో అభ్యంతరాలు చెప్పారు.

ఆంజనేయులుకూడా ఆ తరగతిలోకే చేరాడు. తన ఆఫీసరు త్యాగం చూశాక కలిగిన ఉద్రేకంతో ఆంజనేయులు ప్రధానపాత్రధారయ్యాడు.

పనిలో చేరడానికి వచ్చిన అతన్ని 'సస్పెండ్' చేశామన్నారు కొత్తగా వచ్చిన ఆఫీసరు.

కాని అతనికందుకో విచారం కలగలేదు. అతను చేసిన పాపం ఏమిటి? ఇన్నాళ్ళు బ్రిటిష్‌వారి పరిపాలనలో బానిసగా బ్రతికిన అతను, స్వతంత్ర భారతదేశంలో స్వతంత్రపౌరుడిగా తను చేస్తున్న చాకిరీకి తగిన భృతి అడిగాడు. ఇన్నాళ్లనుంచీ మూసుకుపోయిన కళ్ళని ఈవేళ విప్పుతున్నాడు! ఇదీ సత్యం!! ఇదీ అతను చేసిన పాపం!!

"ఇన్నాళ్లూ పరప్రభుత్వంమీద సహాయనిరాకరణోద్యమం నడిపిన ప్రజలు, ప్రభుత్వంలోకి వెళ్ళాక తమకు తోడ్పడిన ప్రజలకే సహాయనిరాకరణ చేస్తున్నారు" అనుకున్నాడు ఆంజనేయులు యింటికి పోతూ